# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 25.11.2024 | 24 క్యారెట్లు 79,215.00 | కిలో వెండి 1,01,650.00 | 30 ℃ | సంపుటి:3 | సంచిక:33

www.vishalabharati.com


## రేవంత్‌కు అబద్ధాల్లో పీహెచ్ డీ ఇవ్వాలి

- మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పారు
- అక్కడ గ్యారెంటీల పేరుతో మోసం చేయబోయారు
- ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలి
- వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు ఎక్కడ?
- మాజీ మంత్రి హరీశ్ రావు



2 లో

## వణుకు పుట్టిస్తున్న చలి..

- రాష్ట్రవ్యాప్తంగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్పంగా 9.4 డిగ్రీలు
- రానున్న మూడు రోజులు మరింత తీవ్రం
- వాతావరణశాఖ హెచ్చరిక



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రాన్ని చలి వణికిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గుతున్నాయి. పలుచోట్ల రాత్రిళ్లు చలి మంటలు.. ఉదయం పూట పొగ మంచు దృశ్యాలే కనిపిస్తున్నాయి. రెండు, మూడు రోజులుగా రాష్ట్రంపై మంచుదుప్పటి పరుచుకున్నట్లు వాతావరణం మారింది. రాత్రిపూటే కాదు మిట్ట మధ్యాహ్నమూ ఈదురు గాలులు వీస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 15 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రధానంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో

..మిగతా 2 లో

## ఆశావహుల్లో ఉత్కంఠ
## త్వరలో మంత్రివర్గ విస్తరణ



- పోటీలో పలువురు కీలక నేతలు
- మంత్రి పదవి కోసం ఢిల్లీలో నేతల లాబీయింగ్
- నేడు ఢిల్లీకి సీఎం రేవంత్
- అధిష్టానం పెద్దలతో భేటీ
- ప్రజాపాలన విజయోత్సవాలకు కాంగ్రెస్ పెద్దలకు ఆహ్వానం
- మంత్రివర్గ విస్తరణపై చర్చలు
- రేవంత్‌తో పాటు దామోదర రాజనర్సింహ కూడా

**ఎప్పుడెప్పుడా అని నేతలంతా ఆశగా ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. నేడు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. అధిష్టానం కీలక పెద్దలతో భేటీ అవుతారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల ఫలితాలతో పాటు కేబినెట్ విస్తరణపై కీలకంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. గతంలోనే మంత్రివర్గ విస్తరణ చేస్తారని పలుమార్లు ప్రచారం జరిగినప్పటికీ వాయిదా పడింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ఖచ్చితంగా కేబినెట్ విస్తరణ ఉంటుందని.. పీసీసీ చీఫ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు కూడా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనపై నేతలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలో ఉత్సవాలకు హాజరుకావాలని ఏఐసీసీ పెద్దలను రేవంత్ రెడ్డి కోరనున్నట్లు సమాచారం. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సభకు హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరనున్నట్లు తెలుస్తోంది. అలాగే కార్పొరేషన్ పదవులు, మంత్రివర్గ విస్తరణపై కూడా కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు సమాచారం.

**ఆశావహుల్లో ఉత్కంఠ**

రేవంత్ మంత్రి వర్గంలో కొత్తగా మరో ఆరుగురిని తీసుకునేందుకు అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆశావహులు తమకే పదవి వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే ఉన్న కేబినెట్‌లో.. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రాతినిధ్యం లేకపోవడంతో.. ఆ ప్రాంతాల నాయకులకే ఈసారి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే కేబినెట్ విస్తరణలో మైనారిటీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు యువతకు కూడా అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది.

**రేసులో ఉన్నది వీరే..**

మంత్రివర్గ రేసులో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం సోదరుల పేర్లు వినిపిస్తుండగా.. నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావు, మహబూబ్‌నగర్ మక్తల్ నుంచి వాకిటి శ్రీహరి పేర్లు చర్చకు వస్తున్నాయి. అలాగే ఎస్టీ కోటాలో బాలునాయక్ పేరు కూడా పరిశీలనలో ఉంది. ఇక.. నల్గొండ జిల్లా నుంచి ఇప్పటికే కోమటిరెడ్డి

..మిగతా 2 లో




## మహా సీఎం ఎవరు..?

- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న చర్చ
- దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఆర్ఎస్ఎస్ సపోర్ట్
- షిండేనే కొనసాగుతారంటున్న విశ్లేషకులు
- సరికొత్త వ్యూహం రచిస్తున్న బీజేపీ
- కొత్తవారిని తెరపైకి తీసుకొచ్చేలా ప్లాన్

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

మహారాష్ట్రలో 230 సీట్లలో భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన మహాయుతి కూటమి నుంచి సీఎం ఎవరు అవుతారు? అన్న చర్చ ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చ సాగుతోంది. 132 సీట్లలో బీజేపీ విజయం సాధించి అతి పెద్ద పార్టీగా నిలిచింది. కానీ మహారాష్ట్రలో మేజిక్ ఫిగర్ 145. దీంతో ఆ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేదు. కూటమిలోని మూడు ప్రధాన పార్టీల నేతలు ఫడ్నవీస్, ఏక్ నాథ్ షిండే, అజిత్ పవర్ ముగ్గురు సీఎం కుర్చీపై ఆశ పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో షిండే ప్రస్తుత సీఎం కాగా.. ఫడ్నవీస్ మాజీ సీఎం, ఇప్పుడు డిప్యూటీ సీఎం. కూటమి గెలుపులో షిండే, ఫడ్నవీస్ కీలక పాత్ర పోషించారు. దీంతో వీరిద్దరి మధ్య పోటీ ప్రధానంగా ఉందన్న చర్చ సాగుతోంది. అయితే.. బీజేపీ హైకమాండ్ ఆలోచన ఏంటన్న చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ మాత్రం ఫడ్నవీస్ సీఎం కావాలని తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు షిండేనే సీఎంగా కొనసాగుతారని శివసేన వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే.. బీజేపీ హైకమాండ్ మాత్రం

..మిగతా 2 లో



## ఒక్కసారి కోరిక తీరిస్తే కేసు పరిష్కరిస్తా..

- న్యాయం కోసం వచ్చిన మహిళకు ఎస్ఐ వేధింపులు
- తన భర్తపై ఫిర్యాదు చేసిన మహిళ
- నంబర్ తీసుకుని వేధింపులకు దిగిన ఎస్ఐ
- ఉన్నతాధికారులకు మహిళ ఫిర్యాదు

2 లో

## పొరపాట్లకు తావివ్వొద్దు

- తప్పుల్లేకుండా డేటా ఎంట్రీ
- డోర్ లాక్, వలసదారుల వివరాలు సేకరించాలి
- అవసరమైతే ఫోన్‌లో మాట్లాడాలి
- చివరిదశకు సమగ్ర సర్వే
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సమగ్ర కుటుంబ సర్వేలో డోర్ లాక్ ఉన్న వారికి, వలసలు వెళ్లిన వారి వివరాలను కూడా సేకరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జార్ఖండ్ రాజధాని రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృశ్య మాధ్యమ సమీక్ష నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైనది ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సర్వేపై ఉన్నతాధికారులు,

..మిగతా 2 లో



## అలీ అక్రమ నిర్మాణాలు

- వ్యవసాయ భూమిలో భారీ కట్టడాలు
- అనుమతులు తీసుకోకుండా నిర్మాణం
- గతంలో ఒకసారి నోటీసులు జారీ
- వాటిని పట్టించుకోని కమెడియన్ అలీ
- మరోసారి నోటీసులు జారీ చేసిన అధికారులు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

టాలీవుడ్ కమెడియన్ అలీకి బిగ్ షాక్ తగిలింది. వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎక్‌మామిడి గ్రామ పంచాయతీ అధికారులు శుక్రవారం నాడు అలీకి నోటీసులు జారీ చేశారు. పంచాయతీ పరిధిలో ఉన్న వ్యవసాయ భూమిలో అనుమతి లేకుండా ఫామ్‌హౌస్ నిర్మాణాలు చేపట్టారని

..మిగతా 2 లో



## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

- 44 ఏళ్ల క్రితమే నిర్మించారు
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- హైడ్రా చీఫ్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం,
25.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# వణుకు పుట్టిస్తున్న చలి..

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం రాత్రి సిర్పూర్ (యు)లో 9.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మధ్య తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా కూడా గజగజమంటోంది. కోహీర్‌లో అత్యల్పంగా 9.9 డిగ్రీలు నమోదైంది. రాష్ట్రంలో పగటిపూట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కన్నా తగ్గుముఖం పట్టాయి. మహబూబ్‌నగర్, రామగుండంలలో సాధారణం కన్నా 2.7 డిగ్రీలు, హనుమకొండలో 2.6 డిగ్రీలు, హైదరాబాద్‌లో 1.2 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గింది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి తెలంగాణవైపు గాలులు వీస్తుండటమే రెండు రోజులుగా రాష్ట్రంలో శీతల వాతావరణం ఏర్పడటానికి కారణమని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. రాష్ట్రంలో రానున్న మూడు రోజులు చలి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఆదివారం తెలిపింది. కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో కొన్ని మండలాల్లో 10 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రత ఉండే అవకాశాలు ఉన్నాయని హెచ్చరికలు జారీ చేసింది. 30 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.

# పొరపాట్లకు తావివ్వొద్దు

మొదటిపేజీ తరువాయి



జిల్లా కలెక్టర్లుకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు.

సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది అందుకు వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాని తెలిపారు. కాగా పనులకు వెళ్లిన వారు సమగ్ర కుటుంబ సర్వే ఎన్యూమరేటర్లు వచ్చినప్పుడు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆందోన చెందుతున్నారు. ఈ తరుణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. సర్వే గురించి సమాచారం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. పాఠశాలల్లో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని.. దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.



# అలీ అక్రమ నిర్మాణాలు

ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఎక్ మామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి.. ఈ మేరకు సినీనటుడు అలీకి నోటీసులు జారీ చేశారు. ఫామ్ హౌస్ లోని నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని ఆదేశించారు. ఎక్‌మామిడి పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 345లోని ఫామ్‌హౌస్‌లో నూతన నిర్మాణాలకు సంబంధించి తగిన పత్రాలు సమర్పించి, అనుమతులు పొందాలంటూ గతంలోనే అలీకి నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులపై అలీ స్పందించకపోడంతో తాజాగా రెండోసారి ఎక్ మామిడి పంచాయతీ కార్యదర్శి శోభారాణి మరోసారి నోటీసులు జారీ చేశారు. ఫామ్ హౌస్ నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు సమర్పించి అనుమతులు పొందాలని కోరారు. లేని పక్షంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫామ్ హౌస్‌లో అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఈ నెల 5న మొదటిసారి నోటీసు ఇవ్వగా అలీ నుంచి ఎటువంటి స్పందనా రాలేదు. దీంతో ఈనెల 22న మరోసారి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఫామ్‌హౌజ్‌లో పని చేస్తున్న వారికి నోటీసులు అందించామని పంచాయతీ సెక్రటరీ తెలిపారు.

అనుమతుల్లేకుండా ఫామ్ హౌస్ నిర్మాణం

కొద్ది సంవత్సరాల క్రితం కమెడియన్ అలీ ఎక్ మామిడి గ్రామ పంచాయతీ పరిధిలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిని అలీ వ్యవసాయానికి వినియోగించేవారు. స్థానిక కూలీల సహాయంతో ఈ భూమిలో పంటలు, పండ్ల తోటలు వేశారు. అయితే తన ఫామ్‌కు వెళ్లినప్పుడు.. అక్కడ ఉండడానికి ఫామ్ హౌస్ నిర్మించుకోవాలని నిర్ణయించి నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటికే ఫామ్ హౌస్ నిర్మాణం పూర్తవ్వగా... ఈ నిర్మాణాలు అక్రమంగా నిర్మించారని ఆరోపణలు వచ్చాయి. గ్రామ పంచాయతీ అధికారులకు సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఫామ్ హౌస్ లో నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఆరోపించారు. దీంతో గ్రామ పంచాయతీ అధికారులు తనిఖీలు చేపట్టారు. తమ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు తేలడంతో అధికారులు అలీకి నోటీసులు జారీ చేశారు. దీనిపై అలీ నుంచి ఎలాంటి వివరణ వస్తుందో చూడాలి.



# ఆశావహుల్లో ఉత్కంఠ

మొదటిపేజీ తరువాయి

వెంకట్ రెడ్డి మంత్రి వర్గంలో కీలక శాఖకు ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ఈసారి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం ఖాయమని తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లుగా రాజగోపాల్‌రెడ్డి పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అధిష్ఠానం హామీ మేరకు రాజగోపాల్‌రెడ్డికి బెర్త్ దక్కుతుందన్న చర్చ మళ్లీ జోరందుకుంది.

# మహా సీఎం ఎవరు..?

మొదటిపేజీ తరువాయి



అందుకు భిన్నంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఫడ్నవీస్ ను కేంద్ర ప్రభుత్వంలోకి తీసుకోవాలని ఆ పార్టీ హైకమాండ్ ఇప్పటికే డిసైడ్ అయ్యిందన్న ప్రచారం సాగుతోంది. ఎవరూ ఊహించని కొత్త నేతను రాష్ట్రంలో తెరపైకి తెచ్చే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అంటే మధ్య ప్రదేశ్ ఫార్ములాను బీజేపీ ఫాలో అవుతుందన్న చర్చ సాగుతోంది. అయితే.. షిండే ఇప్పటికప్పుడే సీఎం పదవి నుంచి తప్పించకపోవచ్చని, కొన్నాళ్ల పాటు ఆయనను కొనసాగించవచ్చన్న ప్రచారం సాగుతోంది. స్థానిక ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై న్యాయస్థానం నిర్ణయం వచ్చే వరకు ఆయననే సీఎంగా ఉంచాలన్నది బీజేపీ హైకమాండ్ ఆలోచనగా తెలుస్తోంది. ఆ తర్వాత బీజేపీ నుంచి ఎవరూ ఊహించని కొత్త వ్యక్తి సీఎం అవుతారన్న ఊహాగానాలు సాగుతున్నాయి.

**ఆ మహిళా నేతకు చాన్స్ దక్కేనా?**

అయితే.. 2014లో అధికారంలోకి వచ్చిన సమయంలో దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు వినోద్ తావ్డే, పంకజ, ఏక్‌నాథ్ ఖడ్సే ముండే తదితరులు సీఎం రేసులో ఉన్నారు. అయితే మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఖడ్సే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో ఉన్నారు. దీంతో పంకజ ముండేకు మహిళా కోటాలో ఛాన్స్ వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అయితే.. లోక్ సభ ఎన్నికల్లో ఓటమి పాలవ్వడం ఆమెకు అడ్డంకిగా మారే అవకాశం ఉంది. ఫడ్నవీస్ ను కాదంటే ఎవరూ ఊహించని మరో కొత్త పేరు తెరపైకి వస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ఆయా పార్టీలకు వచ్చిన సీట్లివే..**

రాష్ట్రంలో 288 అసెంబ్లీ స్థానాలు ఉండగా రికార్డు స్థాయిలో 230 స్థానాలు గెలుచుకొని మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. మ్యాజిక్ ఫిగర్ 145 సీట్లు కాగా బీజేపీ సింగిల్‌గా 132 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. కూటమికి చెందిన షిండే శివసేన54, అజిత్ పవార్ ఎన్సీపీ41, జేఎస్ఎస్2, ఆర్ఎస్‌జేపీ1 చొప్పున స్థానాలను గెలుచుకున్నాయి. ఈ కూటమికి 50 శాతానికిపైగా ఓట్లు దక్కాయి. ఇక శరద్ పవార్ ఎన్సీపీ, ఉద్ధవ్ థాక్రే శివసేన, కాంగ్రెస్ పార్టీలతో కూడిన విపక్షాల మహా వికాస్ అఘాడి చతికిలపడింది. కేవలం 51 స్థానాలకే పరిమితమైంది. అత్యధిక నియోజకవర్గాల్లో విపక్షాల అభ్యర్థులు భారీ వ్యత్యాసంతో ఓడిపోయారు. ఉద్ధవ్ థాక్రే శివసేన పార్టీ అత్యధికంగా 21 సీట్లు గెలుచుకుంది. కూటమిలోని మిగతా పార్టీల్లో కాంగ్రెస్17, ఎన్సీపీ(శరద్ పవార్)10, ఎస్పీ 2, పీఏడబ్ల్యూపీవోఐ1 చొప్పున, ఇతరులు7 సీట్లు గెలుచుకున్నారు. మహా వికాస్ అఘాడి కూటమికి 34 శాతం ఓట్లు, ఇతరులకు 16 శాతం ఓట్లు దక్కాయి.

# మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



హైదరాబాద్ మధురానగర్‌లో నివాసం ఉంటున్న తన ఇల్లు బఫర్ జోన్‌లో లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. 44 ఏళ్ల క్రితం తన తండ్రి నిర్మించిన ఇంట్లోనే అంతా కలిసి ఉంటున్నామని.. ఈ ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని సామాజిక మాధ్యమాలు సహా కొన్ని పేపర్లలో వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది చేస్తున్న ఇలాంటి ప్రయత్నాలను ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఒకప్పటి పెద్దచెరువునే రెండున్నర దశాబ్దాల క్రితం కృష్ణకాంత్ పార్క్‌గా మార్చారని గుర్తుచేశారు. చెరువుకట్టకు దిగువన 10 మీటర్లు దాటితే.. కింద ఉన్న నివాసాలు ఇరిగేషన్ నిబంధనల మేరకు బఫర్ జోన్ పరిధిలోకి రావని తెలిపారు. అయినప్పటికీ తమ ఇల్లు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉందని.. మధ్యలో వేలాది ఇళ్లు ఉన్నాయని వెల్లడించారు. తమ ఇల్లు బఫర్ జోన్‌లో లేదని అందరూ గమనించాలని రంగనాథ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను పరిశీలించాలని కోరారు.

# ఒక్కసారి కోరిక తీరిస్తే కేసు పరిష్కరిస్తా..

- న్యాయం కోసం వచ్చిన మహిళకు ఎస్ఐ వేధింపులు
- తన భర్తపై ఫిర్యాదు చేసిన మహిళ
- నంబర్ తీసుకుని వేధింపులకు దిగిన ఎస్ఐ
- ఉన్నతాధికారులకు మహిళ ఫిర్యాదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బాధితులకు అండగా నిలిచి చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన పోలీసులే తప్పుడు దారిలో వెళుతున్నారు. ఇక మహిళలు తారసపడితే చాలు తమ కోరిక తీరిస్తే కేసులు పరిష్కరిస్తామంటూవేధిస్తున్న ఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. ఇలాంటి సంఘటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భర్త వేధింపులు భరించలేక ఫిర్యాదు చేసేందుకు పోలీసుల దగ్గరకు వెళ్తే ఓ ఎస్సై దుర్మార్గంగా ప్రవర్తించాడు. భర్తతో ఉన్న విబేధాలను పరిష్కరించాలంటే.. తన కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. ఎవరూ లేనప్పుడు చెబితే ఇంటికి వస్తానంటూ నిత్యం వాట్సాప్‌లో కాల్ చేసి ఆమెకు వేధింపులకు గురిచేశాడు. ఈ ఘటన వివరాల్లోకి వెళితే..

హైదరాబాద్ హయత్ నగర్‌కు చెందిన ఓ మహిళ భర్త వేధింపులు తట్టుకోలేక స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు 40 రోజుల కిందట వెళ్లింది. తన గోడు మొత్తం ఎస్సై ఎదుట వెళ్లబోసుకుంది. భర్తవేధింపుల గురించి పూస గుచ్చినట్లు ఆయనకు వివరించింది. భర్తపై ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరింది. అయితే ఫిర్యాదు నెపంతో మహిళ ఫోన్ నంబర్‌ను ఎస్సై తీసుకున్నాడు. ఆమెకు తరచూ ఫోన్లు చేస్తూ మాటలు కలిపే ప్రయత్నం చేశాడు. మెల్లిగా తన వక్రబుద్ధి మహిళ ఎదుట బయటపెట్టాడు ఆ ఎస్సై. కేసును తాను పరిష్కరిస్తానని, కాకపోతే కోరిక తీర్చాలంటూ పట్టుపట్టాడు. ఇంటికి వస్తానని, ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చెప్పాలంటూ మహిళను వేధించడం మొదలుపెట్టాడు. తరచూ ఆమెకు వాట్సాప్ కాల్స్ చేస్తూ ఇబ్బందులకు గురిచేశాడు. ఆమె భర్తపై కేసు నమోదు చేయాలంటే కోరిక తీర్చాల్సిందే అంటూ పదేపదే ఆమెను హింసించాడు. ఘటనపై విసిగు చెందిన సదరు మహిళ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబును ఆశ్రయించింది. ఎస్సై వేధింపులపై ఫిర్యాదు చేసింది. గత 40 రోజులుగా కోరిక తీర్చాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడంటూ సీపీకి ఆమె ఫిర్యాదు చేసింది. దీంతో ఆ మహిళను ఎస్సై పోలీస్ స్టేషన్ పిలిపించి బెదిరింపులకు దిగాడు. విషయం బయటకు చెప్పొద్దంటూ ఆమెను భయాందోళనలకు గురి చేశాడు. అయితే ఎస్సైపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, తనను ఆ ఎస్సై నుంచి కాపాడాలని మహిళ వేడుకుంటోంది.

# రేవంత్‌కు అబద్ధాల్లో పీహెచ్ డీ ఇవ్వాలి

- రేవంత్‌కు అబద్ధాల్లో పీహెచ్ డీ ఇవ్వాలి
- మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పారు
- అక్కడ గ్యారెంటీల పేరుతో మోసం చేయబోయారు
- ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలి
- వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు ఎక్కడ?
- మాజీ మంత్రి హరీశ్ రావు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



అబద్ధాలు ప్రచారం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డికి డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పట్టపగలే నిర్భయంగా గోబెల్స్ ప్రచారం చేస్తుంటాడని విమర్శించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటక, తెలంగాణలో గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని అన్నారు. మహారాష్ట్రలోనూ గ్యారెంటీ పేరుతో మోసం చేయబోయారని తెలిపారు. అక్కడకు వెళ్లి మహిళలకు 3 వేలు, రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించారని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి సీఎం, మంత్రులు వెళ్లి ప్రచారం చేశారని చెప్పారు. కానీ వీరిని చూడగానే తెలంగాణలో చేసిన మోసాన్ని గుర్తించారని.. అందుకే తగిన బుద్ధి చెప్పారని అన్నారు.

నూటొక్క దేవుళ్ల మీద ఒట్లు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు 2500, ఫింఛన్, భరోసా బోనస్, తులం బంగారం ఇవ్వలేదని అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పారు. రేవంత్, కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. ఓటమి తర్వాత అయినా బుద్ధి తెచ్చుకొని, వంద రోజుల్లో చేస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని విమర్శించారు.

దళిత బంధు పథకాన్ని హుజూరాబాద్‌లో కేసీఆర్ ప్రారంభించారని కేసీఆర్ గుర్తుచేశారు. 18,500 కుటుంబాలకు కేసీఆర్ దళిత బంధు ఇచ్చారని తెలిపారు. రెండో విడత డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద అరాచకానికి పాల్పడ్డారని తెలిపారు. కొత్త పథకాలు దేవుడెరుగు. మేము ఇచ్చినవి ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా ఉండి దళితులకు ఏదైనా మేలు చేశారా అని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఇప్పటికే విడుదలైన దళిత బంధు పథకం డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్ అని సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చడంపై హరీశ్‌రావు మండిపడ్డారు. అబద్ధాలు చెప్పడానికి సిగ్గుండాలని అన్నారు. జూలై 19వ తేదీన ఇచ్చిన గెజిట్‌లో ఫార్మా సిటీ అని పేర్కొన్నారని తెలిపారు. ఆ గెజిట్‌ను వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందు ప్రజల దగ్గరకు వెళ్లి మాట్లాడాలని.. సమస్య పరిష్కరించాలని సూచించారు. పచ్చటి పొలాలను తొండలు పెట్టని జాగ అంటున్నారని మండిపడ్డారు. అబద్ధాలు మాట్లాడటంలో రేవంత్ రెడ్డికి డాక్టరేట్ ఇవ్వాలని అన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రచారం చేసిన దగ్గర కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో మోసం చేసింది చాలదని.. మా వద్దకు వచ్చారని మహారాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. మాటలు, మూటలు కట్టుడు బంద్ చేసి, గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు లెక్క పాత బకాయిలు కలుపుకొని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, కేసులను హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. వెంటనే దళిత బంధు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిగురించి దళితుల పక్షాన అసెంబ్లీలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
25.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily




# స్వచ్ఛంద సంస్థలు మారుమూల ప్రాంతాలకు తరలి రావాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**అశ్వాపురం, విశాలభారతి:**

మారుమూల గిరిజన ప్రాంతమైన వేములూరులో పోలీసుల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ భద్రాచలం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి,సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ కృషి చేయడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. స్వచ్ఛంద సంస్థలు మారుమూల ప్రాంత ప్రజలకు సేవలు అందించడానికి తరలి రావాలని కోరారు. అనంతరం మెగా వైద్య శిబిరంలో సేవలందించిన వైద్యులను ఎస్పీ సన్మానించారు. కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సిఐ అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులు కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించాలి

- రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబడింది
- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**అనంతగిరి, విశాలభారతి:**

అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సూచించారు.ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని,అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ హిమబిందు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి ముత్తినేని కోటేశ్వరరావు బాబు నాయక్, వెంకటరెడ్డి, జి.కోటేశ్వరరావు,రాఘవరెడ్డి,నాయకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

- మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య

**చౌటుప్పల్, విశాలభారతి:**

డిసెంబర్ 1న హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కిష్టయ్య పిలుపునిచ్చారు.ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం,కైతాపురం ధర్మాజీగూడెం గ్రామాలలో సింహ గర్జన విజయవంతం కోసం ప్రచారం నిర్వహించారు. వాల్ పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జనకు మాలలు లక్షలాదిగా తరలిరావాలన్నారు,మాలలంతా ఐక్యతగా,సంఘటితమై కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. అవకాశవాద రాజకీయాల కోసం బిజెపి ఎస్సీలను విభజించిందని దు య్యబట్టారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేసే దిశగా నిర్ణయాలు తీసుకోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే సింహగర్జనకు స్వచ్ఛందంగా మాల ఉద్యోగస్తులు,మాల కులస్తులందరూ లక్షలాదిగా తరలివచ్చి మాలల సత్తా చాటాలని కోరారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల లింగస్వామి, స్థానిక నాయకులు యనమల నాగరాజు, తగరం వెంకటేశం, మంత్రి యాదయ్య,వల్లబోతు భాస్కర్, బొంతల రవీందర్,సంగం నర్సింగరావు,వల్లబోతు లక్ష్మయ్య, దౌడీ యాదయ్య,బొంతల యువరాజ్,దౌడీ యాదయ్య, వల్లబోతు సురేష్,సంగం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిషబ్ పంత్ జాక్‌పాట్



విశాలభారతి,స్టేట్ బ్యూరో:ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషబ్ పంత్ రికార్డులు బద్దలు కొట్టాడు. అందరూ ఊహించినట్లుగానే ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ప్లేయర్‌గా రిషభ్ పంత్ నిలిచాడు. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా జరుగుతున్న ఈ మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు రిషబ్ పంత్‌ను రూ.27 కోట్లకు సొంతం చేసుకుంది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ప్లేయర్‌గా పంత్ చరిత్ర సృష్టించాడు. దీనికంటే కొన్ని నిమిషాల ముందు శ్రేయస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. కానీ ఇది జరిగిన కాసేపటికే పంత్ ఆ రికార్డును బద్దలు కొట్టాడు. కాగా ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా మిచెల్ స్టార్క్ ఉన్నాడు. గత సీజన్‌కు ముందు జరిగిన వేలంలో మిచెల్ స్టార్క్ ఏకంగా రూ.24.75 కోట్లు పలికాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే కనీవినీ ఎరగని రీతిలో డబ్బును సొంతం చేసుకున్నాడు.

# చలి కాలం.. జర భద్రం..!!

- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు
- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి
- పెరుగుతున్న న్యుమోనియా, అస్తమా కేసులు

**ఆర్మూర్, విశాల భారతి**



చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి.

**తేమ శాతం:**

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

**దగ్గు, ఆయాసం:**

వాతావరణం చల్లగా ఉండడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

**అస్తమా ఉంటే అవస్థే:**

అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**నీరు వేడిచేసి తాగాలి:**

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

**గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి:**

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు.

**డాక్టర్ గోపీకృష్ణ రాయిడి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు**



# కాంగ్రెస్ ఒక మంచి నాయకుడిని కోల్పోయింది

**పినపాక, విశాలభారతి;**

మండలంలో ఆదివారం మంత్రి సీతక్క పర్యటించారు. ఇటీవల రహదారి ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గట్ల శ్రీనివాసరెడ్డి మరణించిన విషయం తెలేవడంతో వారి కుటుంబాన్ని మంత్రి సీతక్క పరామర్శించారు. వారి స్వగ్రామంకు వెళ్లి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో కోల్పోయింది అని ఆమె అన్నారు. శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి శ్రీనివాసరెడ్డి కుటుంబంకు అన్ని విధాలుగా అండగా వుంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 29న బీఆర్ఎస్‌దీక్షా దివస్

- కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి విముక్తి కల్పిద్దాం
- పార్టీ నేతలందరూ పాల్గొనాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ ఉద్యమ సందర్భంలో కేసీఆర్ చేపట్టిన దీక్షను స్ఫూర్తిగా తీసుకుని.. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. 33 జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో 29న దీక్షా దివ్‌సను నిర్వహించేందుకు ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు తెలిపారు. ఇందుకోసం 26న సన్నాహక సమావేశాలు, 29న నిమ్స్‌లో అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. కేసీఆర్ దీక్ష విరమించిన డిసెంబరు 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. దీక్షా దివస్ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్ హాజరుకారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ కార్యక్రమాలని కేటీఆర్ వెల్లడించారు.



# నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు

- కేంద్రం అజెండాలో 16 కీలక బిల్లులు
- అదానీ స్కామ్‌పైనే విపక్షాల గురి
- వాడివేడిగా జరిగిన అఖిలపక్ష సమావేశం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధమైంది. నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశాల్లో వక్ఫ్ చట్టం సవరణ బిల్లుతో సహా మొత్తం 16 బిల్లులు ప్రభుత్వ అజెండాలో ఉన్నాయి. వీటిలో 5 కొత్త బిల్లులు ఉండగా, మరో 11 బిల్లులను పరిశీలన చేసి ఆమోదించాల్సి ఉంది. అయితే అదానీ అంశాన్ని చర్చకు తీసుకొచ్చేందుకు విపక్షాలు చూస్తున్నాయి.

**వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం లభిస్తుందా?**

వక్ఫ్ యాక్ట్ (సవరణ) బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలిస్తోంది. బహుశా ఈ కమిటీ తన నివేదికను ఈ నెల 29న సమర్పించే అవకాశం ఉంది. ఎందుకంటే పార్లమెంట్ సెషన్ మొదటి వారం చివరి రోజున ప్యానెల్ తన నివేదికను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. అయితే విపక్షాలు మాత్రం కమిటీ తన నివేదికను సమర్పించేందుకు మరింత సమయం ఇవ్వాలని కోరుతున్నాయి.

**వాడీవేడిగా అఖిలపక్ష సమావేశం**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్ ప్రధాన కమిటీ రూమ్‌లో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన సమావేశాన్ని కేంద్రం నిర్వహించింది. అయితే ఈ సమావేశం వాడీవేడిగా జరిగింది. మణిపుర్ హింస, అదానీ గ్రూప్‌పై అమెరికాలో లంచం కేసు నమోదు కావడం తదితర అంశాలపై ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని కాంగ్రెస్ కోరింది. అంతేకాదు దేశంలో పెరుగుతున్న కాలుష్యం, రైలు ప్రమాదాలు లాంటి విషయాలపైనా చర్చించాలని పట్టుబట్టింది. ఇక పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సహా కాంగ్రెస్ ఎంపీలు జైరాంరమేశ్, ప్రమోద్‌తివారీ సమావేశానికి హాజరయ్యారు. టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైసీపీ ఎంపీలు మిధున్ రెడ్డి, విజయసాయి, జేడీయూ, ఎస్పీ ఇతర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. సమావేశాలు సజావుగా సాగేందుకు విపక్షాల సహకారాన్ని కేంద్రం కోరింది.

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సోమవారం,
25.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## హరిత భౌతిక దేహానికి ఎర్రబెల్లి నివాళులు



**దేవరుప్పుల, విశాల భారతి**

దేవరుప్పుల మండలం,నీర్మాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు ఎడ్ల రవి సతీమణి హరిత ఆదివారం ఉదయం అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జిల్లా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులున్నారు.



## కలెక్టర్ ప్రతిక్ జైన్ ను భద్రాద్రి జిల్లాకు బదిలీ చేయాలి

- వజ్జా జ్యోతి బసు

**మణుగూరు, విశాలభారతి:**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ నూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ చేయాలని వజ్జా జ్యోతి బసు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు మణుగూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 24, ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్లలో భూ సేకరణ చేయు ప్రక్రియలో భాగంగా హాజరైన అధికారులపై దాడులు జరిగిన విషయం తెలిసినదే. అంతేకాకుండా ప్రధాన నిందితుల్లో ఒకరు అవసరమైతే ప్రణాళిక ప్రకారం హత్యలు చేయమని చెప్పారని, రాష్ట్రంలో అలజడి సృష్టించాలనుకున్నారని పత్రికల ద్వారా సామాజిక మాధ్యమాల తెలిసిన సంగతి విదితమే. ఈ క్రమంలో ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతి బస్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కొరకు, రాజ్యాంగానుసారం విధులు నిర్వహిస్తూ, చట్టాల అమలు కొరకు నిరంతరం కృషి చేస్తూ, తనదైన ముద్ర వేసుకున్న టువంటి కలెక్టర్ ప్రతిక్ జైన్ గారిని , అధికారుల శ్రేయస్సు కొరకు, అధికార దాహానికి దూరంగా, ప్రజాపాలనకూ దగ్గరగా, సువిలక్షణ ప్రాంతమైన, ఆదివాసులు ఉండే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆయననూ ఉన్నతాధికారులు బదిలీ చేయాలనీ అన్నారు. నేటివరుకు కుడా అధికారుల రక్షణ పైన ఉన్నతాధికారులు, ప్రభుత్వం సరైన నిర్ణయం తీసూకోకపోవడం దారుణం అని, ప్రజాస్వామ్యంలో ప్రజల నిరసననూ శాంతియుతంగా తెలిపే పద్ధతులు ఉన్నప్పటికీ, వారిని అహింస వైపు పురిగొల్పిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గనేబోయిన ముత్తయ్య, సోడే రవి కుమార్ దోర, ఇర్పా రవి, జోగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మునుగోడు విశాల భారతి**

మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200102 సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం వైభవంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా తమపాత మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ప్రతి ఒక్కరూ ప్రస్తుతం తాము ఉన్న ఉన్నత పరిస్థితులను తెలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. 23 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో సందడిగా,నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థిని విద్యార్థులు మెమెంటోలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నారాయణరెడ్డి మోహన్ రెడ్డి నల్లినీ రంజన్ రావు,లింగారెడ్డి,అచ్యుత్ రెడ్డి ఎంఈఓ కత్తుల రవీందర్, కూరేళ్ళ జ్ఞానేశ్వర్,పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,ముచ్చపోతుల రవి, ఈద ప్రవీణ్,,జీడిమెట్ల రవీందర్,కోడి అర్జున్, ముచ్చపోతుల శ్రావణ్, వెంకటేశ్వర్లు మురహరి,చిక్కుల యాదయ్య,శాంతి,అలివేలు, హంషమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

- మీ కుటుంబాలకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

**వాజేడు, విశాలభారతి:**

వాజేడు మండల పరిధిలోని పెనుగోలు కాలనీకి చెందిన ఉయిక రమేష్ ఉయిక అర్జున్ లను ఇటీవల మావోయిస్టులు ఇన్ఫార్మర్ నేపంతో దారుణంగా హత్య చేశారు. బాధిత మృతుల కుటుంబాలకు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని అవకాశాలను అందే విధంగా తమ వంతు కృషి చేస్తానని మీ కుటుంబాలకు జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీ కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా తమ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మావోయిస్టు అగత్యానికి పాల్పడటం చాలా బాధాకరమని, రమేష్ , అర్జున్ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటున్నాను వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రస్తుత ఖర్చుల నిమిత్తం కొంత నగదును ఇద్దరి కుటుంబాలకు అందజేశారు. పెనుగోలు కాలనీకి విద్యుత్ సౌకర్యం సిసి రోడ్లు నిర్మాణం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వనాథ ప్రసాద్ బాబు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ చెన్నం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.




ఫ్యామిలీ హెల్త్ కార్డును ప్రారంభించిన ఆసుపత్రి వైద్యులు బండి సంజయ్.

## ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు

- హాస్పిటల్స్ అంటే భయం కాదు భరోసా
- ఫ్యామిలీ కార్డుతో 'మెడికోవర్' ఆ భరోసా ఇవ్వడం గొప్ప విషయం
- నాకు పునర్జన్మ ఇచ్చింది మెడికోవర్ హాస్పిటల్ డాక్టర్లే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**



కేంద్ర మంత్రిని సన్మానిస్తున్న ఆసుపత్రి ఎండి,డైరెక్టర్, వైద్యులు.

ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు,హాస్పిటల్స్ అంటే భయం కాదు భరోసా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. హైటెక్ సిటీ సైబర్ గేట్ వద్దనున్న మెడికోవర్ ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి ఆసుపత్రి యాజమాన్యం నూతనంగా ప్రవేశపెట్టిన 'మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు'ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ తో పాటు డాక్టర్ అనిల్ క్రిష్ణ, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ క్రిష్ణ ప్రసాద్, హరి క్రిష్ణ, బుల్లితెర హీరో శ్రీరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..12 ఏళ్ల క్రితం నాకు హార్ట్ ఎటాక్ వచ్చి కుప్పకూలితే కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.ఆ ఆసుపత్రి డాక్టర్ నేను బతకడం కష్టమని చెప్పారు.కానీ ఇక్కడున్న డాక్టర్ శరత్ నాకు ప్రాణం పోశారు. మళ్లీ పునర్జన్మ ఇచ్చారు.''అని పేర్కొన్నారు. యూరప్ లో పాపులర్ ఆసుపత్రి మెడికోవర్.నేను డాక్టర్ శరత్ రెడ్డి పేషెంట్ నే. ఈరోజు మీ ముందు నేను మాట్లాడుతున్నానంటే దానికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహు కారణమన్నారు. 2012లో కరీంనగర్ లో ర్యాలీ చేస్తుంటే హార్ట్ స్ట్రోక్ వచ్చింది. ఆసుపత్రికి తీసుకొస్తే మీ అబ్బాయి బతకడం కష్టం,ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు మా అమ్మకు చెప్పారు. అప్పుడు మా సిస్టర్ డాక్టర్ సౌమ్య డాక్టర్ శరత్ కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాహుతో మాట్లాడారు. 3, 4 గంటలపాటు కష్టపడి నన్ను బతికించారు.ఇది నాకు పునర్జన్మ. దీనికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహుయే. మెడికోవర్ ఆసుపత్రి వైద్యుల సేవల భేష్. భారత్ లోని 16 నగరాల్లో 23 ఆసుపత్రులున్నయ్.1200 మంది డాక్టర్లు,13 వేల మంది ఉద్యోగులున్న ఈ ఆసుపత్రిలో కోటి మందికిపైగా రోగులకు ఇప్పటి వరకు వైద్య సేవలందించడం గొప్ప విషయమన్నారు.దురదృష్టమేందంటే చాలా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. ఎందుకంటే ఆసుపత్రి బిల్లులు భరించలేనంతగా ఉన్నాయి.తొలుత ఆసుపత్రిలో చేరినప్పుడు ట్రీట్ మెంట్ కు ఎంత ఖర్చయితదని చెబుతారో... డిశ్చార్జ్ అయ్యే నాటికి అంతకు ఐదారు రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారు. ఈరోజు కూడా నా దగ్గరకు నాకు తెలిసిన వ్యక్తి వచ్చి ఫలానా ఆసుపత్రిలో మా అమ్మను చేర్పించాను. తొలుత రూ.3 లక్షల ఖర్చయతదని చెప్పి... ఇప్పుడు 16 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. నెల జీతంపై బతికే నేను అంత కట్టలేను. మా అమ్మను డిశ్చార్జ్ చేయించండి. చనిపోయినా ఫరవాలేదని ఏడుస్తూ చెప్పాడని పేర్కొన్నారు. ఆసుపత్రులంటే భయపడే పరిస్థితి ఉన్న ఈరోజుల్లో భయం వద్దు... ఆసుపత్రి అంటే భరోసా కల్పించేలా 'మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు'ను మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రవేశపెట్టడం గొప్ప ఆలోచన అన్నారు.ఈ కార్డు తీసుకున్న కుటుంబ సభ్యులందరికీ 15 నుండి 50 శాతం వరకు ఆసుపత్రి బిల్లులో డిస్కౌంట్ ఇస్తుండటం మంచి విషయం అన్నారు.ఆసుపత్రికి భారమైనప్పటికీ రోగులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్న మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని స్పష్టం చేశారు.

అనంతరం ఆసుపత్రి సీఎండీ, డైరెక్టర్ డాక్టర్ అనిల్ క్రిష్ణ,డాక్టర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ... విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డ్ తో రోగులతో బంధాన్ని బలోపేతం చేయడానికి, మేము సేవ చేసే ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో,అనుభవజ్ఞులైన డాక్టర్స్ సరసమైన ధరలతో ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను విస్తరించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.మా 23 మెడికవర్ హాస్పిటల్స్ లో ఓపీ కన్సల్టేషన్‌లపై 30శాతం తగ్గింపు, ఓపీడీ పరిశోధనలపై 20 శాతం, ఐపీ అండ్ డేకేర్ సేవలపై 10శాతం తగ్గింపు అందిస్తుందన్నారు.బీమా, కార్పొరేట్ అడ్మిషన్ల కోసం వైద్యేతర సేవలపై, ఉచిత అంబులెన్స్ పికప్, డ్రాప్ 10 కి.మీ లోపు హోమ్‌కేర్ సేవలపై 30శాతం తగ్గింపు (ఫార్మసీ మినహా), రూ.5000 కంటే ఎక్కువ బిల్లులకు ఫార్మసీపై 20శాతం తగ్గింపు, హెల్త్ చెకప్స్ పై 10 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. కార్డ్ గరిష్టంగా నలుగురు డిపెండెంట్‌లను కవర్ చేస్తుందని, మెడికవర్‌లో ఖర్చు చేసే ప్రతి రూ.1000కి ఒక్కో పాయింట్ కి రూ.1 చొప్పున రీడీమ్ చేసుకోగలిగే ఫ్యామిలీ రివార్డ్‌లను అందిస్తుందన్నారు. లబ్ధిదారులు పేరు, వయస్సు, చిరునామా, ఫోన్ నెంబర్, బ్లడ్ గ్రూప్ వంటి వివరాలను అందించడం ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. దీని తర్వాత ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ కార్డ్ వెంటనే వాట్సాప్ ద్వారా జారీ చేయబడుతుందని, అనంతరం ఫిజికల్ కార్డ్‌లు అందించబడతాయన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

- పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
- సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి**



పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాత వెంచర్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్ కొరకు ఎదురుచూస్తున్న ప్రజలు ప్రభుత్వం పది వేల రూపాయలు మీ సేవ ద్వారా ఎల్ఆర్ఎస్ కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కట్టించుకొన్న ప్రభుత్వం నేటికీ దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. పట్టా పాస్ బుక్ పై ఒక ఎకరం లోపు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం నూతన జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు వారి కుటుంబ అవసరాల నిమిత్తం ,కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం ఒక్కొక్క రూపాయి వెనకేసుకొని చిన్నపాటి భూములను కొనుగోలు చేశారన్నారు. అట్టి భూములపై కూడా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేందుకు వెనకాడితే పేదలు మరింత ఆర్థిక కూబిలోకి వెళ్లే ఆస్కారం ఉందన్నారు. ఒక ఎకరం పైబడిన భూములపై నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. భూముల కొనుగోలు పై రియల్ ఎస్టేట్ వ్యాపారులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి నేడు దీన స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయేతర భూమిని తమ అవసరాల కోసం గ్రామపంచాయతీ పట్టా పాస్ బుక్ నుండి లేఔట్లలో జిపిఏ చేసుకున్న వెంచర్ ప్లాట్లకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఆపింది అలా ఆపడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అవి రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల చేయాలని, దానిని కూడా పునరాలోచించి యజమనూలు తమకి అవసరం ఉన్నంత వరకే అమ్ముకునే వెసలుబాటు గతంలో ఉన్నట్లే కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం వీటిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే కొందరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల్లో ఉన్నారని, లేనిచో గతంలో మీ సేవలో ఎల్ఆర్ఎస్ కొరకు కట్టిన ఫీజుపై ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసే విధంగా జిఓ జారీ చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లాలో 14వ వార్డులో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే 8 గంటల స్థలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కోసం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించి నూతన భవన నిర్మాణం నిర్మించాలని ఆయన అన్నారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ ను యాప్ తీసేసారని, అలా తీయడం వల్ల రైతులకు పేర్లు ఆన్లైన్లో రావట్లేదని, వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వెంచర్ల ప్లాట్లను నాలా కన్వెన్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు చూడాలని,దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి మరో నూతన జీఓని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్, వెంకన్న, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్, రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
25.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలో వేల్పూర్ వాసికి రెండో స్థానం

**వేల్పూర్ విశాల భారతి**







వరంగల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి 10 కిలోమీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో వేల్పూరు వాసి గుగ్గిల అశోక్ విజయం సాధించారు. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ గ్రామానికి చెందిన గుగ్గలం అశోక్, అంతర్జాతీయ పోటీల్లో కూడా పాల్గొని ఎన్నో పథకాలను సాధించారు. ఈయన కామారెడ్డి లోని ఆర్టీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఒకపక్క విధులు నిర్వహిస్తూనే మన రాష్ట్రానికి అథ్లెటిక్ రంగంలో ఎన్నో విజయాలను సాధించి ఔరా అనిపించారు. వరంగల్ లో జరిగిన ఇట్టి పోటీల్లో రెండవ స్థానంలో నిలిచిన ఆయనకు వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్,డాక్టర్ మోహన్ దాస్ చేతులమీద అశోక్ గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ను అందజేశారు. ఈ సందర్భంగా కాకతీయ మెడికల్ ప్రిన్సిపల్ అశోకు ను అభినందించారు.డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ యువకులు అశోక్ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మీరు యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. అశోక్ ప్రస్తుతం కామారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న ఆర్టీవో కార్యాలయంలో నిధులు నిర్వహిస్తూ జాతీయ అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొని అథ్లెట్ రాణిస్తూ ఎన్నో విజయాలు సాధిస్తూయువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. యువకులు వేల్పూరు గ్రామస్తులు అశోకుని అభినందించారు.

## పెయింటర్ యూనియన్ మండల అధ్యక్షుడిగా వంగూరి కుమార్

**నాగరం, విశాలభారతి:**



మండల కేంద్రంలో పెయింటర్ యూనియన్ జనరల్ బాడి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటి నూతన అధ్యక్షుడిగా ఈటూరూ గ్రామానికి చెందిన వంగూరి కుమార్ నీ యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గద్దల సైదులు( నాగారం),ఉపాధ్యక్షులుగా దందోలు మహేష్(డి.కొత్తపల్లి),పాల్వాయి మహేష్(నాగారం).ప్రధాన కార్యదర్శిగా బర్ల సోమయ్య(ఫణిగిరి) కోశాధికారిగా దర్శనం సోమేష్(వర్ధమానుకోట) సహాయ కార్యదర్శులుగా పేరాల, వినోద్( మామిడి పెల్లి),దేవరకొండ కృష్ణ(డి.కొత్త పల్లి), గద్దల జానయ్య(నాగారం), పేరాల లక్ష్మణ్(ఈటూరూ)లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు వంగూరి కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పెయింటర్ యూనియన్ నూతన కమిటీలను ఎన్నుకుంటామని, లేబర్ చట్టాల పట్ల అందరికీ అవగాహన తీసుకొచ్చి లేబర్ కార్డ్స్ ద్వారా కార్మికులు పొందే ప్రయోజనాల పట్ల అవగాహన తీసుకొస్తామన్నారు.



## రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

- **వంశీ చంద్ రెడ్డి**

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన యాట గీతానర్సింహా ఆదివారం ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యుసి సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి వంశీ ఆశ్లేష రెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. మార్కెట్ చైర్మన్ గా తన నియమకానికి సహకరించినందుకు వంశీచంద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి చైర్మన్ గీత నరసింహకు సూచించారు. అదేవిధంగా టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, బడంగ్ పేట మేయర్ పారి జాత నరసింహారెడ్డి, లను గీత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## గ్రామాల్లో ప్రజా పాలన కళాయాత్ర

**నూతనకల్, విశాలభారతి:**



మండల కేంద్రంలో శిల్పకుంట్ల. తాళ్లసింగారం. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్ ,రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు ,స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూలు ,రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు ,యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా జిల్లా నలుమూలల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిల్పకుంట్ల ,తాలసింగారం, నూతనకల్ కార్యదర్శులు గిలకత్తుల సుధాకర్,గంగారాం, రవి శర్మ, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సాయి, గడ్డం ఉదయ్ ,వెన్నెల ,నాగరాజు ,పాలకర్తి శ్రీకాంత్, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు ,గజ్జి మంజుల సిరిపాంగి రాధ, మల్లెపాక శిరీష, అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జానకర్మక నేతగా ప్రియాంక గాంధీ

**నర్సింహులపేట, విశాలభారతి:**

వయనాడ్ లోక్ సభ స్థానం నుండి ప్రియాంకా గాంధీ రికార్డు విజయం పై జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పళ్ళ మాలతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష కుట్రలను తిప్పికొట్టడంలో మోడీకి ధీటుగా జవాబివ్వగల నాయకురాలిగా బలమైన నేతగా, వ్యూహకర్తగా, మాటల మాంత్రికురాలిగా, జానకర్మక నేతగా ప్రియాంక గాంధీ మారారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆశయ సాధనకు ఆమె ఎనలేని సేవ చేశారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతగా దేశ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొంది, ప్రజాసేవే అతిమ లక్ష్యంగా కృషి చేశారని అన్నారు. ఇదే ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి పాటుపడతామని ఆమె పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీ దంగల్..

- వరంగల్ టీచర్ స్థానంపై సంఘాల నజర్
- యూటిఎఫ్ అభ్యర్థిగా ఎ. నర్సిరెడ్డి
- పిఆర్ టియూటీఎస్) కేన్డెడేట్ గా శ్రీపాల్ రెడ్డి
- పిజంటీయూటీ) నుంచి బరిలో పులి దేవేందర్

**మహబూబాబాద్ ,విశాలభారతి:**

మార్చిలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల వేడి షురూ అయింది. శీతాశాల ప్రారంభపు చలి గాలుల మధ్య వేడి వేడిగా ఎమ్మెల్సీ సమర సన్నాహాలు ప్రారంభమయ్యాయి. రెండు టీచర్ స్థానాలు; ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. అయితే నల్లగొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానంపై ఉపాధ్యాయ సంఘాలతో పాటు రాజకీయ నాయకులు, శులసంఘాల వాధ్యులు దృష్టి సారించారు.

**తొలి విజేత రామయ్య...**

ఉమ్మడి రాష్ట్రంలో 2007లో శాసనమండలి పునరుద్ధరణ జరిగిన తరువాత మొదటగా 2007లో జరిగిన వరంగల్ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త చుక్కా రామయ్య మొదటి సౌర గెలుపొందారు. ఆ తర్వాత 2013లో జరిగిన ఎన్నికలలో పీఆర్ టీయూ అభ్యర్థి పూల రవిందర్ సమీప ప్రత్యర్థి నారాయణ (యూఎఫ్) పై విజయం సాధించారు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికలలో యూటిఎఫ్ నుంచి బరిలో నిలిచిన అలుగుపల్లి నర్సిరెడ్డి నెట్టింగ్ ఎమ్మెల్సీ, పీఆర్టీయూ అభ్యర్థి పూట రవిందరిపై గెలుపొందారు. ఈ ఎన్నికలలో అప్పటి అధికార పార్టీ టీఆర్ఎస్ పూల రేటిందరు మద్దతుగా నిలిచినా విజయం సాధించలేకపోయారు. తాజాగా 2025లో ఇరిగే ఎన్నికలలో పోటీ చేసేందుకు మరోసారి అలుగుపల్లి నర్సిరెడ్డిని యూటీఎఫ్ అభ్యర్థిగా అప్పటికే ప్రకటించింది.

**అభ్యర్థిని ప్రశటించిన యూటిఎఫ్..**

వచ్చే సంవత్సరం మార్చిలో ఎమ్మెల్సి నర్సిరెడ్డి జరుసంవత్సరాల పదటి శాబం పూర్తవుతుంది. అంటే వెబ్రవరిలోగా ఎన్నిళ్లను పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల కమిషన్ ఓటర్ల నమోదు ప్రారంభించి ముసాయిదాకు సిద్ధమయింది. ఎన్నికలకు మూడు నెలల కాలమే ఉండటంలో తమ నెట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు యూటిఎఫ్ ముందు అడుగు వేసింది. తమ సంఘం నుంచి ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డినే తమ అభ్యర్థిగా అధికారికంగా అప్పటికే ప్రకటించింది. గత 2019 టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆయన పీఆర్టీయూ అభ్యర్థిగా బరిలో నిలిచిన నాడు అధికారంలో ఉన్న వీఆర్ఎస్ మద్దతు తెలివైన పూట రటిందరిపై బిజయం సాధించారు. ఈ ఎన్నికలలో ప్రధాన పోటీ యూటిఎఫ్, పీఆర్టీయూఖ మధ్యనే కొనసాగే బిబుందని ఉపాధ్యాయ వర్గాలు చెబుతున్నాయి.

**అభ్యర్థిని మార్చిన పీఆర్టీయూటీఎస్)..**

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పరిధిలో బిస్తరించి ఉన్న టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాన్ని కైవసం చేసుకునేందుకు పీజరియూ వెంగలి శ్రీసాల్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఇటీవల పీఆర్టీయూ రాష్ట్ర కాన్సిల్ సమావేశంలో అభిప్రాయ బేధాలు వెలుగులోకి రావడంతో తొలుగ అభ్యర్థి ఎంపెశ శష్టతరంగా మారింది. రెబల్ ఔడద పోకుండా చేసేందుకు సంఘం నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికలలో అప్పటికే నెజ్లింగ్ ఎమ్మెల్సీగా ఉన్న పూల రవీందర్ రెండో సారి పోటీ చేసే యూనియన్కు చెందిన వరంగల్ జిల్లా నాయకుడు సర్వోత్తమ్ రెడ్డి రెబల్ అభ్యర్థిగా పోటీ చేయడంతో పూల రవీందర్ ఓడిపోయారు. దీంతో పిజంటీయూ నేతి నుంచి ఎమ్మెల్సీ స్థానం యూటిఎఫ్ చేతిలోకి వెళ్లింది. అయితే ఈ సారి సీజరియూ నుంచి పూఖ రబీందర్, సుంకరి బిక్షం వంటి నాయకులు జెకెట్ ఆశించారు.

### 23న ముసాయిదా జాబితా..

శాసనమండలి నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిడకు రంగం పెద్దమవుతోంది. ప్రస్తుత ఎమ్మెల్సి అలుగువెల్లి నర్సిరెడ్డి పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 29తో ముగి టంతో ఓటర్ల నమోదు ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టగా నవంబరు 6వ తేదీతో గడువు ముగిసింది. 23వ తేదీన ముసాయిదా ఓటరు లిస్టును ప్రకటిస్తారు. టీచర్ ఎమ్మెల్సి నియోజకవర్గం పరిధిలోని 12 జిల్లాలలో గత ఎన్నికలలో 20,898 మంది టీచర్ ఓటర్లు తమ ఓటు హక్కును బినియోగించుకున్నారు. ఈ ఓటరు లిస్టును పూర్తిగా రద్దు చేసిన ఎన్నికల సంఘం కొత్తగా ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రారంభించిన విషయం తెలినెందే.





**పీఆర్టీయూ టీ నుంచి పులి దేవేందర్..?**

నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సి స్థానం నుంచి బరిలో నిలవడానికి పి ఆర్ టీ యూ (టీ) రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవందర్ సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలలో ఉన్న ఆయనను టీచర్ ఎమ్మెల్సి స్థానంలో బరిలో నిలబెట్టడానికి ఉద్యోగ, కుల సంఘాల నాయకులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనతో మాట్లాడి, తమ మద్దతుతో సునాయాసంగా విజయం సాధించవచ్చని చెప్పినట్లు సమాచారం. నల్లగొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న 12 జిల్లాలలో విస్తృతమైన పరిచయాలు ఉన్న దేవేందర్ తన అభ్యర్థిత్వాన్ని తమ సంఘం పెద్దలతో మాట్లాడాక వెల్లడించనున్నట్లు తెలుస్తున్నది. అయితే స్వతంత్ర అభ్యర్థిగా అయినా బరిలో నిలబడాలని ఆయన మద్దతుదారులు ఒత్తిడి తెస్తున్నారు. వీసి నాయకుడిగా ఎదుగుతున్న పులి దేవేందరకు ఆ సామాజిక వర్గం నుంచి మద్దతు ఉంటుందని వారు భావిస్తున్నారు.



## ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

**కరకగూడెం, విశాలభారతి:**

సిపిఎం మహాసభలు అంటేనే ప్రజాసమస్యలు ఎజెండాగా చర్చ ఉంటుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పార్టీ మూడో మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కుంజ కృష్ణకుమారి ప్రాంగణంలో ఒకే నరసింహ రావు అధ్యక్షతన జరిగింది. అమరవీరులకు పూలతో జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని అన్నారు.ఇచ్చిన ఆరు గ్యారెంటీలో సగం మాత్రమే అమలవుతున్నాయని మిగతా వాటిని ఎప్పుడు అమలు చేస్తారు తెలపాలని వారు హెచ్చరించారు. డిసెంబర్ నెలలో ఏడాది పూర్తవుతున్న వాగ్దానాల అమలుపై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ మండలంలోపోడు భూముల పోరాటం ద్వారా రైతులుగా మార్చిన ఘనత సిపిఎంకే ఉందని పట్టాలు సాధించడంతో పాటు తునికి ఆకు బోనస్సు, మంచినీరు , రోడ్లు ఇతర వలస ఆదివాసి గ్రామాల సమస్యలపై నిక్కచ్చిగా పోరాడిన పార్టీ సిపిఎం అని సిపిఎం పార్టీ మండలంలో ప్రజా పోరాటాలను విశిష్టపరిచాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## సిపిఎం మణుగూరు మండల కార్యదర్శిగా సత్రపల్లి

- **కార్యదర్శితో పాటు మరో నలుగురికి చోటు**
- **15 మందితో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**మణుగూరు, విశాలభారతి:**



సిపిఎం మణుగూరు మండల కార్యదర్శిగా సత్ర పల్లి సాంబశివరావును 19వ మండల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఆదివారం దొడ్డి నెహ్రూ ఇంటి వద్ద కుంజా కృష్ణకుమారి ప్రాంగణంలో మణుగూరు మండలం మహాసభ జరిగింది ఈ మహాసభల్లో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ మీడియం బాబురావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజ్ రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహాసభలో 15 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది మండల నూతన కార్యదర్శిగా సత్ర పల్లి సాంబశివరావు, కార్యదర్శి వర్గ సభ్యులుగా దామల్ల వెంకన్న, మడి నరసింహారావు బొల్లం రాజు, పిట్టల నాగమణి మండల కమిటీ సభ్యులుగా ఉప్పతల నరసింహారావు, మాచారపు లక్ష్మణరావు, ఎస్ సుధాకర్, కుంజా రాజు, గుండు భీమయ్య, కోంద్రు గౌరీ, తోట పద్మ, ములకల ఉత్తం, పల్లపు నాగేశ్వరరావు పసునూరి సంజీవరెడ్డి లను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నది ఈ సందర్భంగా కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ తీర్మానాలకు ఆమోదం పలికిన 9వ మహాసభ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో మణుగూరు మణుగూరు అభివృద్ధికి తీర్మానాలు చేసిందన్నారు. మణుగూరు మున్సిపాలిటీ రద్దుచేసి పంచాయతీలుగా విభజించి ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని, ఓసి 4 సింగరేణి విస్తరణలో భాగంగా భూనిర్వాస్తులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని , తిర్లాపురం రామనుజవరం ప్రజలు భయాందోళన గురవుతున్నారని తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం,
25.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## తలకొండపల్లిలో బీజేపీ విజయోత్సవ ర్యాలీ



ఆమనగల్లు, విశాలభారతి :
మహారాష్ట్ర ఎన్నికలలో బీజేపీ అఖండ విజయం సాధించి అధికారం కైవసం చేసుకోవడాన్ని హర్షిస్తూ ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో బాణాసంచాలు కాల్చి స్వీట్లు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. నాయకులు భక్కి కుమార్, పాండు,ప్రసాద్, పాండు, తిరుపతయ్య, పద్మ అనిల్, మహేశ్,లక్ష్మయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 26న బిఆర్ఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి.
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలి.
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్.

సూర్యాపేట, విశాలభారతి
ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఈనెల 26న నిర్వహించనున్న జిల్లా స్థాయి సన్నాక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మాది బిక్షం, బాషా, ముద్ద మధుసూదన్ రెడ్డి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక వనసమారాధన మన సాంప్రదాయం

- వన భోజనాలు.. వృక్షజాతి సంరక్షణ సందేశాలు
- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి
- పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి.



సూర్యాపేట, విశాలభారతి
కార్తీక వన భోజనాలు ఆధ్యాత్మిక చింతనతో పాటు వన సంరక్షణ సందేశాన్ని మానవాళికి చాటిచెబుతాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్‌లోని సంతోషి మాతా రూపాదేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్వోత్తమ్ రెడ్డి, వేణారెడ్డి శివ లింగాలతో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అదే విధంగా శివలింగాలకు భక్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశసంస్కృతి, సంప్రదాయాలను, హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తూ వస్తున్నామన్నారు. ఇందులో భాగమే కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం అని తెలిపారు. భారతీయ ఆయుర్వేదంలో వృక్ష జాతికి ఉన్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిన విషయమేనన్నారు. అందుకే మంచు కురిసే సమయంలో ఉసిరి చెట్టు కింద విష్ణువును పూజించి, వండిన ఆహారాన్ని ఆ చెట్టు కిందే ఆరగిస్తే కార్తీక మాసంలో గొప్ప పుణ్యఫలం దక్కుతుందని కార్తీక పురాణం చెబుతోందని గుర్తు చేశారు. వనభోజనాల మధుర స్మృతులు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. మానవ మనుగడకు వనాలు చేసే మేలు అంతా ఇంతా కాదని,భవిష్యత్ తరాలకు కూడా మేలు చేకూర్చే వృక్షజాతిని సంరక్షించాలనే నిగూఢ సందేశాన్ని వన సమారాధన అందిస్తోందన్నారు. కేవలం భోజనాలకే పరిమితం కాకుండా ఆటలు,పాటలు కబుర్లకు ఇది చక్కటి వేదికని తెలిపారు. పిల్లలు, పెద్దలలో ఉన్న సృజనాత్మకతను తట్టి లేపే క్రీడలు, నృత్యాలు,సంగీత కచేరీలు నిర్వహించడానికి మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సంతోషిమాత దేవస్థాన కమిటీ బ్రాహ్మణపల్లి మురళీధర్, రాజు, బచ్చు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను చిత్తశుద్ధితో చేపడుతుంది

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్.

ఎల్బీనగర్ ,విశాలభారతి:
రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణనను చిత్తశుద్ధితో చేపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కులగణన శాస్త్రీ అవగాహన పై అవగాహన సదస్సును కొత్తపేటలోని బి జె ఆర్ భవన్లో నిర్వహించారు. మధు యాష్కీ గౌడ్ తో పాటు ఎంపీ ఈటల రాజేందర్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు గౌరీ శంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. దేశంలో ఎవరెంత ఉన్నారు అనేది తేల్చాలని, జనాభా ఆధారంగా దేశ సంపదలో వాటాను అందించాలనేదే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా.. కుల గణనపై రాహుల్ గాంధీ ముందుకెళ్తున్నారన్నారు. తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి.. చిత్తశుద్ధితో కులగణన ను సర్వే నిర్వహిస్తుందని వివరించారు. కులగణన చేపట్టినంత మాత్రాన అన్ని వచ్చినట్లు కాదని, గణన అనంతరం జనాభా దామాషా ప్రకారం పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందుకు ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులగననను అడ్డుకోవాలని చూస్తుందన్నారు. బీసీ ప్రధానమంత్రి ఉన్న కులగణనకు సహకరించడం లేదని, కులగణనతో ప్రజలు విడిపోతారని అర్థం లేని వాదను ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని ప్రమాణంగా రాహుల్ గాంధీ కులగలను చేయాలనుకుంటే.. ప్రధాని మోడీ మాత్రం మతాన్ని ముందుకు తెచ్చి ముస్లింలకు అధికారం వస్తుందని అర్థం లేని మాటలు చెబుతున్నారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో 85% మంది హిందువులు ఉన్నచోట ముస్లింలు ఏ విధంగా అధికారంలోకి వస్తారో చెప్పాలన్నారు. బీసీలంతా ఐక్యమత్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి ఫలాలు, రాజ్యాధికారంలో వాట దక్కుతుందని పేర్కొన్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించి బీసీలకు దక్కాల్సిన వాటా రాజాధికారం పై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సొంత కుటుంబం నుంచి అవగాహన మొదలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వళ్ళకంటి రాజ్ కుమార్ , రాజు,ప్రతినిధులు కే వి గౌడ్,గుంటి నగేష్, గుండా నర్సయ్య పాల్గొన్నారు.

## సివిల్ కేసులు తీసుకోపోవడంతో ఎస్ఐపై మహిళ అసత్య ఆరోపణలు

- హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్.




ఎల్బీనగర్ ,విశాలభారతి:
సివిల్ కేసులు పరిష్కరించాలని మహిళా తమపై ఒత్తిడి చేయడంతో కుదరదని చెప్పిన ఎస్సై పై లైంగిక ఆరోపణలు చేస్తుందని హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు. ఎస్సై పై మహిళ చేసిన ఆరోపణలు అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. తన కేసు పరిష్కరించాలని బాధితురాలు ఎస్సై సైదులు వేధిస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు వివరించారు. రెండో పెళ్లి చేసుకున్న తన భర్త దగ్గరనుంచి బంగారం, డబ్బులు ఇప్పించాలంటూ పావని అనే మహిళ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిందన్నారు. పావని వేధింపులు తట్టుకోలేక రెండో భర్త పారిపోయాడని రెండో భర్తను ప్రేమించి పెళ్లి చేసుకున్నానని, ఇప్పుడు అతడు కనిపించడం లేదని పావని మిస్సింగ్ కేసు పెట్టింది. కేసు దర్యాప్తులో రెండో భర్తను ఆంధ్రప్రదేశ్ లో గుర్తించినట్లు తెలిపారు.అయితే పావనితో ఉండలేనని అతడు తేల్చి చెప్పగా రెండో భర్త దగ్గర ఉన్న కారు ఇప్పించాలని మాపై పావని ఒత్తిడి చేసిందన్నారు. తన తల్లి పేరు మీద ఉన్న కారుకు తానే ఈఎంఐ కడుతున్నట్లు అతను తెలిపాడు. అయినప్పటికీ పావనికి కారు ఇప్పించాము. కారుతో పాటు బంగారం, నగలు ఇప్పించాలని మళ్లీ మాపై ఒత్తిడి తెచ్చిందన్నారు. బంగారం, నగదు సివిల్ వివాదమని మేము ఇప్పించలేమనే కోర్టుకు వెళ్ళమని సూచించామన్నారు. తాను న్యాయవాదినంటూ కేసు పరిష్కరించాలని మాపై ఒత్తిడి తెచ్చిందని కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్సై పై వేధింపులకు గురి చేస్తున్నాడని తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు సీఐ వివరించారు. మహిళ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తమన్నారు. పావని కేసును ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.



## టీజేఎంయు జిల్లా అధ్యక్షుడి సోదరుడి అకాల మరణం

- సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, విశాలభారతి:
తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ సోదరుడు కురిమెళ్ళ నారాయణ 58 సం. ఆదివారం గుండె నొప్పితో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అంతిమయాత్రలో పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదని జన్మించిన ప్రతి మనిషి తన జీవితంలో చేసినటువంటి సేవలు గొప్పవని పునర్ఘార్తించారు. సదరు వ్యక్తి కొత్తగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం లో 25 సంవత్సరాల పాటు కీలక బాధ్యతల్ని నిర్వర్తించి తన శాయి శక్తుల తన కమ్యూనిటీకి సేవ చేశారని కొనియాడారు. అనంతరం సోదరుడైన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అధ్యక్షుడు కురుమళ్ళ శంకర్ని ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని అన్నివేళలా మీకు అండగా మేము ఉంటామని తెలియజేశారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు,విశాలభారతి
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. సుజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంతో ఆ ప్రాంతం శరణుఘోషతో మార్మోగింది. అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. భజన బృందం కార్యక్రమం భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంది. అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం అయ్యప్ప మాలధారులు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.



## ఎంపీడీవోను తక్షణమే తొలగించాలి

నర్సింహులపేట, విశాలభారతి:
మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవోను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కూరంది సురేష్, మందుల యాకూబ్ డిమాండ్ చేశారు. ఆదివారము వారు మాట్లాడుతూ ఎంపిడిఓ మండల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో అకాల వర్షాలు కురువగా మండలం మొత్తం అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తూ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మండల మొత్తం పర్యవేక్షిస్తూ కిందిస్థాయి అధికారులకు సలహాలు సూచనలు చేయవలసి ఉండగా, కనీసం జాడ పత్త లేకపోవడం ఆమె నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. అకాల వర్షాలతోటి గ్రామాలలో శానిటేషన్ కరువు అయింది అని సదరు ఎంపీడీవోకు విన్నవించిన కనీసం సమాధానం లేకపోవడం విడ్డూరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను కూడా పరిశీలించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో ని తక్షణమే విధుల నుంచి తొలగించి నర్సింహులపేట మండల కేంద్రానికి నూతన ఎంపీడీవో ను నియమించవలసిందిగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో కలెక్టర్ ను కోరుతున్నమనారు. మండల అభివృద్ధిపై ఇంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న సంబంధిత ఎంపీడీవో ను తక్షణమే విధుల నుంచి తొలగించకుంటే కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, ప్రభుత్వ కార్యాలయం ముట్టడికి వెనుకడబోమని హెచ్చరించారు.




## కమ్మ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,విశాల భారతి:
కమ్మ సామాజిక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ కృష్ణ కన్వెన్షన్ చక్రిపురంలో జరిగిన కార్తీక వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నే సుబ్రమణ్యం, ఎంపీ రవీంద్ర ,రాము ఎమ్మెల్యే మరియు టీటీడీ బోర్డు మెంబర్ నర్సి రెడ్డి, పీజీకే మూర్తి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం,
25.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# మెట్రో రైల్‌ను మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు విస్తరించాలి

- మెట్రో రైల్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎం.పి రఘునందన్ రావుకు వినతిపత్రం అందజేత

**పటాన్ చెరు,విశాలభారతి**

మెట్రో రైల్ ను మియాపూర్ నుండి పటాన్ చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు విస్తరించాలని మెట్రో రైల్ సాధన సమితి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కే.సత్యనారాయణ డిమాండ్ చేశారు. సమితి సభ్యులతో కలిసి కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును విస్తరించాలని ప్రతిపాదించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోలో పటాన్ చెరు వరకు మాత్రమే ప్రతిపాదించిందని తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు లాభం జరగాలంటే పారిశ్రామిక వాడ ఇస్నాపూర్ పూర్ వరకు మెట్రోను పొడగించాల్సిందే అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే విధంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘురందన్ రావును కోరడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు రుద్రారం శంకర్, అబ్దుల్ బాసిత్, ఈర్ల రాజు ముదిరాజ్, మెట్టు శ్రీధర్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మార్నింగ్ వాకర్స్ కోసం పాఠశాల మైదానం చదును



**ఆమనగల్లు, విశాలభారతి :**

మార్నింగ్ వాకర్స్ కోసం కడ్తాల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ లోని మైదానాన్ని ఆదివారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ నరేశ్నాయక్ డోజర్తో చదును చేయించారు. మైదానంలో పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగి వాకింగ్ చేయడానికి ఇబ్బందులు పడుతున్నామని వాకర్స్ చేసిన వినతికి స్ప దించిన ఆయన చదును చేయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ బాబా,యాదయ్య, రాజేందర్ గౌడ్, అశోక్ పాల్గొన్నారు.

# 'మాలమాదిగల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్ర'

- రిజర్వేషన్లు ఎత్తివేయాలన్నదే ప్రభుత్వాల ప్లాన్'
- మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు బాలకిషన్ ఆరోపణలు'
- తుర్కయంజాల్‌లో మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ'

**తుర్కయంజాల్, విశాలభారతి:**



ఎస్సీల రిజర్వేషన్లు ఎత్తివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నాయని, మందకృష్ణను వాడుకొని మాలమాదిగల మధ్య చిచ్చు రేపేందుకు మనువాదులు యత్నిస్తున్నారని తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేరా బాలకిషన్ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభ పోస్టర్‌ను తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలకిషన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని 59 ఎస్సీ ఉపకులాల మధ్య చిచ్చుపెట్టేందుకు, అల్లకల్లోలం సృష్టిచేందుకు మనువాదులు యత్నిస్తున్నారని అన్నారు. మాలమాదిగల మధ్య శాశ్వత శత్రుత్వం సృష్టించేలా పన్నాగాలు పన్నారని మండిపడ్డారు. మనువాదుల నాటకాలను సీఎం రేవంత్‌రెడ్డి గ్రహించాలని సూచించారు. తెలంగాణలో తమ రాజకీయ జీవితాలను ఫణంగా పెట్టి పోరాడుతున్న వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మేడిపల్లి సత్యం, అచ్చంపేట వంశీ, రాగమయి, ఎమ్మెల్సీ ప్రభాకర్, వంశీకృష్ణ, మల్లు రవి వంటివారికి మాలలు నడవాలన్నారు. ఎస్సీవర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే సింహగర్జన సభకు ఇబ్రహీంపట్నం ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున మాలల తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మాజీ సర్పంచ్, మాల సంఘం అధ్యక్షుడు చెవుల దశరథ, తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, మాల బ్యాగరి కాటికాపర్లసంఘం నాయకుడు రవిశేఖర్, చెవుల నరేందర్, తావుల శ్రీనాథ్, తావుల శ్రీధర్, ఏర్పుల బాలరాజు, శీలం అంగత్‌కుమార్, శీలం భాస్కర్, దేవరకొండ కృష్ణ, దార వెంకటేశ్, కాలూరి జంగయ్య, బండి శ్రీనివాస్, బండి అనిల్‌కుమార్, దేవరకొండ బాలరాజు, కార్తీక్, కలవండ సిరిబాబు తదితరులు పాల్గొన్నారు.




# గౌడ కులస్తుల ఆర్థికాభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తా

- బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**విశాలభారతి, కూకట్ పల్లి:**

కూకట్ పల్లి వివేకానంద నగర్ సీతారామ దేవాలయం వద్ద కూకట్ పల్లి కౌండిన్య (గౌడ) సేవా సమితి నిర్వహించిన నిర్వహించిన 33 వ కార్తీక వనభోజన మహోత్సవానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు. రానున్న రోజుల్లో గౌడ కులస్తుల అభ్యున్నతికి శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య (గౌడ) సేవా సమితి అధ్యక్షులు పులి గాంధీ సుబ్బారావు గౌడ్, ప్రధాన కార్యదర్శి వీరంకి పాండు రంగా రావ్ గౌడ్, ఉప్పల ఏకాంత్ గౌడ్, గౌని యాదగిరి గౌడ్, కేసని నాగేశ్వరరావు గౌడ్, కె. సత్యం బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి తగిన గౌరవం కల్పించాలి

- తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఊరూరి పాదయాత్ర పేటలో ప్రారంభం

**సూర్యాపేట, విశాలభారతి**

ఆరు దశాబ్దాల పాటు ఎంతో మంది ఉద్యమకారులు పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కుంట్ల ధర్మార్జున్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి వారికి తగిన గౌరవం కల్పించాలని కోరుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఊరూరా నిర్వహించే పాదయాత్ర ఆదివారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధనలో ఉద్యమించిన ఉద్యమకారులను విస్మరించిన ఏ ప్రభుత్వానికైన గుణపాఠం తప్పదు హెచ్చరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు 241కిలో మీటర్లు పాదయాత్రగా ఉరూరా సాగుతూ ప్రజా ప్రతినిధులకు వినతులు సమర్పిస్తూ.. ఆఖరుగా భద్రచలం చేరుకొని ఉద్యమకారులను గుర్తించే సద్బుద్ధిని ప్రభుత్వానికి కల్పించాలని ఆ శ్రీరామచంద్రుడికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించకపోవడంతో పాటు అమరుల కుటుంబాలను ఆదుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను గుర్తించి వారి ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు వారికి తగిన గౌరవం కల్పిస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రతి పథకంలో అవకాశం కల్పిస్తామని, ఇండ్లు కట్టిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పట్టించుకోవడం విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులను గుర్తించి తగిన గౌరవం కల్పించడంతో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, సముచితరీతిలో పించన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ 1969 తొలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మిర్యాల వెంకటేశ్వర్లు, కొణతం అప్పిరెడ్డి, కోతి మాధవి మధుసూదన్ రెడ్డి, ఎస్.కె.యూసుఫ్, కట్టోజు గోపి, మేడబోయిన గంగయ్య, కొత్తగట్టు యాకయ్య, పాక సోమయ్య, గూడ సాయిగౌడ్, మోర శైలేందర్, ఏర్పుల రాములు, ఎం.డి. రహమాన్ అలి, సామ శ్రీనివాస్, బాణాల శ్రీను, సంకెపల్లి రఘునందన్ రెడ్డి, తోట ఉప్పలయ్య, ఏర్పుల వీరనాధ్, ఏర్పుల నర్సయ్య, కుసుమ సిద్ధారెడ్డి, సర్గం మల్లయ్య, గడ్డం యాదగిరి, కన్నెబోయిన రమేష్, ఈరేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, విశాల భారతి**

సిపిఎం 3వ జిల్లా మహాసభలు సందర్భంగా నవంబర్ 29, 30, డిసెంబర్ 1న సూర్యాపేటలో జరిగే మహాసభల సందర్భంగా 29న గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనా కొనసాగిస్తాయని, ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిళ్ళకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని సంక్షేమానికి సంబంధించిన నిధులు విడుదల కావడం లేదని అన్నారు.రైతులు పండించిన వరి పత్తి వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని అన్నారు సి సి ఐ ద్వారా పత్తిని కొనుగోలు వేగవంతం చేసి పత్తి రైతులను ఆదుకోవాలని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహారావు, వీరబోయినరవి,మేకన బోయిన శేఖర్, మద్దెల జ్యోతి, మేకన బోయిన సైదమ్మ, చిన్న పంగ నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి,సిపిఎం రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి ,నాయకులు కామ్రేడ్ శ్రీనివాస్పాల్గొన్నారు.



# భారతీయులందరికీ రాజ్యాంగం అత్యంత పవిత్ర గ్రంథం

- బోడుప్పల్లో అంబేద్కర్ విగ్రహానికి 301వ,వారం జ్ఞానమాల

**బోడుప్పల్, విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి 301వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు ఏనుగు లక్ష్మయ్య,దాసరి మహేష్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అంజయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని విధిగా చదవాలని, ప్రతి ఒక్కరు రాజ్యాంగం ప్రకారం తమ విధులను నిర్వర్తిస్తూ,బాధ్యతలను పాటించినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని,అదేవిధంగా ఎంత గ్రంధం ఎంత పవిత్రమైందో ప్రతి భారతీయుడికి రాజ్యాంగం కూడా అంతే పవిత్రమైందని, ప్రతి భారతీయుడు విధిగా రాజ్యాంగాన్ని చదవాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతాపూర్ జైహింద్ గౌడ్,భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,బండారి సాయి బంగారపు త్రినేత్ర,ఏసు రాజు, కంచి సతీష్,సవరపు బయన్న పాల్గొన్నారు.

# జ్ఞాపకాలు పంచుకున్న ఎంఎంఎం పాఠశాల పూర్వ విద్యార్థులు

- 38 యేళ్ళ తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట, విశాలభారతి**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎంఎం ప్రభుత్వ పాఠశాలలో 198586సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 38 సంవత్సరాల తరువాత ఒక్కటిగా కలుసుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఎంఎంఎం పాఠశాలకు చెందిన 198586 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 38 సంవత్సరాల తరువాత కలుసుకున్న స్నేహితులంతా ఆనాటి జ్ఞాపకాలను పంచుకుంటూ నేడు జీవితంలో స్థిరపడిన తీరును తెలుసుకుంటూ పొద్దంతా ఆనందంగా గడిపారు. నాడు విద్యాబుద్ధులు చెప్పి నేడు జీవితంలో తాము ఉన్నతంగా ఏదిగేలా తీర్చిదిద్దిన నాటి ఉపాధ్యాయులు కృష్ణమాచారి, నర్సయ్య, లక్ష్మమ్మ, ముత్తయ్యలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ ఆర్గనైజర్స్ సూర్యాపేట మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, శిరోమణి, భారీ, మల్లికార్జున్, కుంచం వెంకటేశ్వర్లు, కీసర శ్యాం, ఎన్. సురేష్, గుంటి సైదులు, జబీన్, రాజేశ్వరి, హైమావతి, శ్రీలక్ష్మి, రమణ, సుకణ్య, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి సంప్రదాయలను కాపాడాలి

**ఆర్మూర్, విశాల భారతి.**




ప్రతి హిందువు హిందు సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ సంతు సదానందగిరి యోగి మహారాజ్ తెలిపారు. నవ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం సిద్దుల గుట్ట పైన ఆదివారం ఆనంద ఆదివారం ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 109 సంవత్సరాల హిమల యోగి జ్ఞానదాతగా పాల్గొని మాట్లాడుతూ పిరమిడ్ విశిష్టతను వివరించారు ధ్యాన మందిరానికి గొప్ప శక్తి ఉంటుందని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ధ్యాన మందిరం నిర్మించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహారాజ్ , సిఐ శ్రీధర్ రెడ్డి, పి ఎస్ ఎస్ ఎం నిజామా బాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణ రెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మైసగండిలో కార్తీక వనభోజనాలు

**ఆమనగల్లు, విశాలభారతి ::**

కడ్తాల్ మండలం మైసిగండి రామాలయం.. శివాలయం స్వామి వారి సన్నిధిలో ఆదివారం కార్తీక వనమహోత్సవం వైభవంగా నిర్వహించారు. వనభోజన కార్యక్రమాని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలను వెలిగించారు. పచ్చని వనంలో సరదాగా ఆటలు పాటలతో ఉసిరి చెట్టు కింద భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మహిళలు. గుర్రం వరలక్ష్మి, పాలాది లక్ష్మి, భవండ్ల సువర్ణ, దర్శిని, శ్రీదేవి, సరిత, దివ్య, ఏలే వనిత, చాముండేశ్వరి తదితరులు ఉన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ లో పోటీ పడుతున్న సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ "సత్య"




హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన "సత్య". ఈ షార్ట్ ఫిలిం ఇప్పుడు ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పోటీ పడుతోంది. పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో "సత్య" షార్ట్ ఫిలిం పోటీలో నిలిచింది. ఈ సందర్భంగా సాయిదుర్గ తేజ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తమ మనసుకు దగ్గరైన షార్ట్ ఫిలిం ఇదని, "సత్య" షార్ట్ ఫిలిం చూసి ఓటు వేయాలని ప్రేక్షకుల్ని కోరారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ తో కలిసి తమ విజయదుర్గ ప్రొడక్షన్స్ సంస్థలో చేసిన తొలి ప్రయత్నంగా "సత్య" ఎన్నో మెమొరీస్ ఇచ్చిందని సాయిదుర్గ తేజ్ పేర్కొన్నారు. "సత్య" షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్ గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా "సత్య" ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది. ఫిలింఫేర్ వెబ్ సైట్ ద్వారా ప్రేక్షకులు తమ ఓటును వినియోగించుకోవచ్చు.

## 'రాబిన్‌హుడ్' ఫస్ట్ సింగిల్ వన్ మోర్ టైం నవంబర్ 26న రిలీజ్

హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ రాబిన్‌హుడ్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇటివలే రిలీజ్ చేసిన అడ్వెంచర్ అండ్ హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రేజీ హైబడ్జెట్ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. మేకర్స్ 'రాబిన్‌హుడ్' మ్యూజికల్ ప్రమోషన్స్ ని ప్రారభించబోతున్నారు. ఫస్ట్ సింగిల్ వన్ మోర్ టైం సాంగ్ ని నవంబర్ 26న రిలీజ్ చేస్తున్నారు. అనౌన్స్మెంట్ పోస్టర్ లో నితిన్, శ్రీలీల వైబ్రెంట్ అండ్ స్టయిలీస్ లుక్ లో కనిపించారు. పోస్టర్ లో డైనమిక్ డ్యాన్స్ మూమెంట్ వెరీ ఎట్రాక్టివ్ గా వుంది. ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. సాయి శ్రీరామ్ డీవోపీ గా పని చేస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. ఎంటర్ టైనింగ్ అడ్వంచర్ 'రాబిన్‌హుడ్' క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదల కానుంది.



## నా బ్యూటీ సీక్రెట్ ఇదే!

బాలీవుడ్ భామ దీపికా పదుకొణె అమ్మదనాన్ని ఎంజాయ్ చేస్తున్నది. తన గారాలపట్టి దువాతో కాలమే తెలియడం లేదని చెబుతున్నది. గర్భం ధరించినప్పటి నుంచి మీడియాకు దూరంగా ఉంటున్న దీపిక.. సామాజిక మాధ్యమాల్లోకి తరచూ తొంగిచూస్తున్నది. తన అప్‌డేట్స్ అన్నీ ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటున్నది. 'తల్లి అయిన తర్వాత మీ సౌందర్యాన్ని ఎలా కాపాడుకుంటున్నారు' అని కొందరు నెటిజన్లు వేసిన ప్రశ్నకు దీపిక ఫన్నీ జవాబు చెప్పింది. ఒక వ్యక్తి నీళ్లు ముఖంపై చల్లుకున్న వీడియోను షేర్ చేస్తూ.. ఇదే నా స్కిన్ కేర్ బ్యూటీ సీక్రెట్ అంటూ కామెంట్ చేసింది. ఈ పోస్టు సరదా కొద్దీ చేసిందో, తను అదే పాటిస్తున్నదో తెలియక రకరకాల కామెంట్లు చేస్తున్నారు నెటిజన్లు.

## సోనీ లివ్‌లో 'ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్' స్ట్రీమింగ్



ఎప్పటికప్పుడు డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఓటీటీ మాధ్యమం సోనీ లివ్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్' సిరీస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. నవంబర్ 15 న విడుదలైన ఈ సిరీస్ సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. నిఖిల్ అద్వానీ దర్శకత్వంలో ఈ హిస్టారికల్ సోషల్ పొలిటికల్ డ్రామాను మోనీషా అద్వానీ, మధు బోజ్వానీ, డానిష్ ఖాన్ ఈ సిరీస్‌ను నిర్మించారు. చిరాగ్ వోరా, సిద్ధాంత్ గుప్తా, రాజేంద్ర చావ్లా, ల్యూక్ ల్యూక్ మెక్‌గిబ్నే తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. మన దేశానికి స్వతంత్రం రావటానికి ఎందరో నాయకులు ఎన్నో త్యాగాలు చేశారు. ఆనాటి పరిస్థితులను, ఇండియా విభజనకు దారితీసిన పరిణామాలను, మన నాయకులు- గాంధీ, నెహ్రూ, పటేల్ తదితరులు ఎదుర్కున్న సవాళ్లు, సంఘర్షణ, వాటిని ఎదుర్కున్న తీరును అద్భుతమైన మేకింగ్‌తో కళ్లకు కట్టినట్లు తెరకెక్కించారు మేకర్స్. నవంబర్ 15 నుంచి స్ట్రీమింగ్ అవుతోన్న ఈ సిరీస్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. SCAM 1992, SCAM 2003,మహారాణి లాంటి బ్లాక్ బస్టర్ షోల తర్వాత, సోనీ లివ్ నుండి వచ్చిన మరొక అద్భుతమైన సిరీస్ - ఫ్రీడమ్ ఎట్ మిడ్నైట్... ఈ సందర్భంగా.. దర్శకుడు నిఖిల్ అద్వానీ మాట్లాడుతూ "'ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్' వంటి హిస్టారికల్ డ్రామాను తెరకెక్కించాలనుకోవటం చాలా కష్టసాధ్యమైంది. అయితే దాన్ని మా మేకర్స్ నిజం చేశారు. నాటి వాస్తవ పరిస్థితులను ఈ సిరీస్ ద్వారా వివరించే ప్రయత్నం చేశాం. నవంబర్ 15 నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ అవుతూ ఆడియెన్స్‌ను అలరిస్తుంది. ఈ సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు. మా ఈ షోని వివిధ దేశాలలోని మన భారతీయులకు చేరవేస్తోన్న సోనీ లివ్‌కు ఈ సందర్భంగా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను" అన్నారు. నిర్మాతలు మోనీషా అద్వా మధు బోజ్వానీ, డానిష్ ఖాన్ మాట్లాడుతూ "ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్' సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు. మనం ఈరోజు సంతోషంగా ఉండటానికి కారణం .. ఎందరో అమరవీరుల త్యాగఫలం. నాటి విషయాలను, దేశ విభజన సమయంలో మన నాయకులు ఎదుర్కొన్న కష్టాలను, రాజకీయ పరిస్థితులను నిఖిల్ అద్వానీగారు అద్భుతంగా తెరకెక్కించారు.



## పూజా కార్యక్రమాలతో "వశిష్ఠ" ప్రారంభం

సుమన్ తేజ్, అను శ్రీ హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా "వశిష్ఠ". ఈ చిత్రాన్ని బేబి నేహా సమర్పణలో లిటిల్ బేబీస్ క్రియేషన్స్ బ్యానర్ పై నోరి నాగప్రసాద్ నిర్మిస్తున్నారు. మైథలాజికల్ సోషల్ డ్రామా కథతో దర్శకుడు హరీశ్ చావా రూపొందిస్తున్నారు. "వశిష్ఠ" మూవీ ఈ రోజు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. తెలుగు టెలివిజన్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్ కుమార్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ నివ్వగా, నిర్మాత లయన్ సాయివెంకట్ స్క్రిప్ట్ అందజేశారు. నటుడు గగన్ విహారి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. యాడ్ ఫిలింమేకర్ యమున కిషోర్ ఫస్ట్ షార్ట్ డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా డీవోపీ కార్తీక్ గరిమెల్ల మాట్లాడుతూ - వశిష్ఠ సినిమాకు వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శకుడు హరీశ్ , ప్రొడ్యూసర్ నాగప్రసాద్ గారికి థ్యాంక్స్. ఈ చిత్రంలో విజువల్స్ కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. వశిష్ఠ సినిమా సినిమాటోగ్రాఫర్ గా నాకు మంచి గుర్తింపు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ - వశిష్ఠ పోస్టర్ చూస్తుంటే హనుమాన్ సినిమా గుర్తుకు వస్తోంది. హనుమాన్ మూవీలాగే ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. టాలెంటెడ్ టీమ్ ఈ సినిమాకు పనిచేస్తున్నారు. వారందరిలో కాన్ఫిడెన్స్, సంతోషం కనిపిస్తోంది. వశిష్ఠ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నిర్మాత నోరి నాగప్రసాద్ మాట్లాడుతూ - మా వశిష్ఠ చిత్రం ఈరోజు లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. సాయివెంకట్ గారు, నాగబాల సురేష్ గారు అతిథులుగా వచ్చి బ్లెస్ చేశారు. పక్కా స్క్రిప్ట్ వర్క్ తో వశిష్ఠ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని అందించే సినిమా అవుతుంది. స్క్రిప్ట్ వినగానే మా హీరో సుమన్ తేజ్ గారు చాలా హ్యాపీగా ఫీలయ్యారు. టీమ్ అంతా ఉత్సాహంగా వర్క్ చేస్తున్నాం. ఒక సక్సెస్ ఫుల్ మూవీతో మీ ముందుకు వస్తాం. మీడియా మిత్రుల సపోర్ట్ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ హరీశ్ చావా మాట్లాడుతూ - మా వశిష్ఠ మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే సోషల్ డ్రామా ఇది. ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్ టైనర్ మూవీ. కథ వినగానే సింగిల్ సిట్టింగ్ లో మా హీరో సుమన్ తేజ్ గారు ఓకే చేశారు. మంచి టీమ్ నాకు సపోర్ట్ గా దొరికింది. మ్యూజిక్ మీర్ వలీ, డీవోపీ కార్తీక్ ఎంతో సపోర్టివ్ గా ఉన్నారు. టీమ్ లో ఏ టెక్నీషియన్ కూడా ఇబ్బంది పెట్టకుండా కోపరేట్ చేస్తున్నారు. అలాగే మా ప్రొడ్యూసర్ నాగ ప్రసాద్ నాకు వెన్నంటే ఉన్నారు. ఒక మంచి మూవీతో మీ ముందుకు వస్తాం. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.

## 'ఎంఫోర్ఎం' M4M) హిందీ ట్రైలర్ గ్రాండ్ లాంచ్



డైరెక్టర్ మూవీ మేకర్ మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన M4M (Motive For Murder) మూవీ హిందీ ట్రైలర్ ప్రతిష్టాత్మక గోవా ఫిలిం ఫెస్టివల్‌లోని IFFI కళా అకాడమీ వేదికపై ఇండియన్ మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (IMPPA) వైస్ ప్రెసిడెంట్ అతుల్ చేతుల మీదుగా విడుదల చేశారు. చీఫ్ గెస్టుగా పాల్గొన్న IMPPA వైస్ ప్రెసిడెంట్ అతుల్ మాట్లాడుతూ.. M4M హిందీ ట్రైలర్ అద్భుతంగా ఉందని, సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉందని, కంటెంట్ ఆసక్తికరంగా ఉందని ఇటువంటి చిత్రాన్ని ప్యాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల కోసం గొప్ప ప్రయత్నం చేసినందుకు దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్లను అభినందించారు. ఈ చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయం అవుతున్న జో శర్మను అభినందించారు. M4M గొప్ప సక్సెస్ కావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఈ మూవీ దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్ల మీడియాతో మాట్లాడుతూ.. M4M (Motive For Murder) మూవీ హిందీ ట్రైలర్‌ను ప్రతిష్టాత్మక గోవా ఇంటర్నెషనల్ ఫిలిం ఫెస్టివల్ (Goa IFFI)లో విడుదల కావడం సంతోషంగా ఉందన్నారు. IMPPA ప్రముఖులకు, వైస్ ప్రెసిడెంట్ అతుల్‌కు, దేశ విదేశీయ సినీప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. M4M సబ్జెక్ట్ యూనివర్సల్ అని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీప్రేక్షకులు మా M4M మూవీని చూసి థ్రిల్ అవుతారని చెప్పారు. మోటివ్ ఫర్ మర్డర్ తెలిసినప్పుడు మైండ్స్ బ్లో అవుతాయని, అనూహ్యమైన సినిమాటిక్ ఎక్సపీరియన్స్ నేను మీ అందరికీ అందించబోతున్నాను అంటూ తెలిపారు. త్వరలోనే 5 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషలలో తెరకెక్కింది ఈ సస్పెన్స్ థ్రిల్లర్. మునుపెన్నడూ ఎరుగని సైకొని ప్రేక్షకులు చూడబోతున్నారని, ఒడిశా సూపర్ స్టార్ సంబీట్ ఆచార్య, అమెరికన్ హీరోయిన్ జో శర్మ లకు ప్యాన్ ఇండియా స్కేల్ లో కొత్త అధ్యాయం మొదలవుతుందన్నారు.



## 'జీబ్రా' సూపర్ హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ సో మచ్

**టాలెంటెడ్ హీరో సత్య దేవ్**

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ నటించిన న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'జీబ్రా' బొమ్మ సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటించారు. నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని అన్ని చోట్ల సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. జీబ్రా బొమ్మ సూపర్ హిట్ సక్సెస్ మీట్ లో హీరో సత్య దేవ్ మాట్లాడుతూ.. ముందుగా డైరెక్టర్ ఈశ్వర్ కార్తీక్ కి థాంక్యూ. ఈ సినిమాతో నన్ను రాటుతేలేలా చేశాడు. మనిషిగా ఈ సినిమాతో చాలా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యాను. అన్నయ్య చిరంజీవి గారు చెప్పినట్లు జీబ్రా బొమ్మ సూపర్ హిట్ అయింది. అన్నిటికీ అతీతంగా ఈ సినిమా సూపర్ హిట్ అయింది. ప్రీమియర్స్ నుంచి ఈ సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సినిమా రిలీజ్ అయిన తర్వాత ఇప్పటికీ దాదాపు 25 షోలకి వెళ్లాను. ప్రతి చోట హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. అన్నిటికీ అతీతంగా సినిమా ఆడుతుందని నమ్మకాన్ని ఈ సినిమా ద్వారా ప్రేక్షకులు ఇచ్చారు. మా సినిమాకి 80% పాజిటివ్ ఉంది. 20% మిక్స్డ్ రివ్యూస్ వచ్చాయి. ఈ 20% కి కూడా మరొకసారి చూడమని కోరుతున్నాను. సినిమాలో ప్రతి పాయింట్ కి ఒక లాజిక్ ఉంటది. ఒకవేళ మిస్ అయ్యింటే రెండోసారి చూసినప్పుడు కనెక్ట్ అవుతారని బావిస్తున్నాను. అయితే అన్నిటికీ అతీతంగా హౌస్ ఫుల్ అవుతున్నాయి. అది నాకు గొప్ప కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఈశ్వర్ కార్తీక్ ఐదేళ్లు కష్టపడి తెలుగు నేర్చుకుని తెలుగులో సినిమా చేయాలని ఈ సినిమా చేశారు. తమిళ్, కన్నడ లో కూడా సినిమా అద్భుతంగా ఆడుతుంది. ఈశ్వర్ భవిష్యత్తులో రజనీకాంత్, షారుక్ ఖాన్, అన్నయ్య చిరంజీవి గారి లాంటి పెద్ద హీరోలతో కూడా పనిచేస్తాడని నమ్మకం నాకుంది. తనకి ఆ కెపాసిటీ ఉంది. మా నిర్మాతలు బాల, దినేష్, ఎస్ ఎన్ రెడ్డి గారికి థాంక్ యూ. ఈ సినిమా సూపర్ హిట్ చేసి మమ్మల్ని గెలిపించిన ఆడియన్స్ కి థాంక్ యూ' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.